
GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
T MEDIA
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

సంపుటి : 6 | సంచిక : 193 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : ఫిబ్రవరి 27-2024 | పేజీలు : 3



## ప్రారంభించిన 24 గంటల్లోనే కొట్టుకుపోయిన ఫ్లోటింగ్ బ్రిడ్జ్

**టి మీడియా, ఫిబ్రవరి 26,విశాఖ:**
పర్యాటకుల ఆహ్లాదం కోసం విశాఖ ఆర్‌కే బీచ్‌లో ప్రారంభించిన ఫ్లోటింగ్ బ్రిడ్జ్ నీటిలో తేలియాడే వంతెన) గంటల వ్యవధిలోనే కొట్టుకుపోయింది. సుమారు రూ. కోటి 60 లక్షలతో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ బ్రిడ్జ్‌ను నిన్న (ఆదివారం) విశాఖ బీచ్‌లో వైసీపీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి), ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తదితరులు లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభించిన ఒక్కరోజులోనే బ్రిడ్జ్ అంచున ఉన్న భాగం వంద మీటర్ల దూరం జరుగడంతో నిర్వాహకులు అప్రమత్తమయ్యారు. పర్యాటకులు ప్రస్తుతం ఫ్లోటింగ్ బ్రిడ్జి వైపు వెళ్లకుండా భద్రత ఏర్పాటు చేశారు.




## చట్టసభల్లో తడాఖా చూపిస్తం

- అవకాశం కోసం ఎదురు చూస్తున్నపోలీస్ బాస్‌లు

**టి మీడియా, ఫిబ్రవరి 26,హైదరాబాద్:**
ఆ ఖాకీ బాస్ లకు ఖద్దర్ పై మోజు పెరిగింది.. ఒక్కఛాన్స్ ఇస్తేచాలు చట్ట సభల్లో మా తడాఖా చూపిస్తా మంటున్నారట. వారి మనసులోని మాట పార్టీ దూతల చెవిన వేసిన ఆ పోలీస్ అధికారులు అవకాశం కోసం ఎదురు చూస్తున్నారట. రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఇప్పుడు ఆ పోలీస్ అధికారులే హాట్ టాపిక్ అయ్యారు.

### వారందరికీ ఆయనే స్ఫూర్తి

పార్లమెంట్ ఎన్నికల వేల కొత్త ట్రెండ్ మొదలైంది. టికెట్ల వేటలో మునుపెన్నడూ లేని విధంగా పోలీస్ అధికారులు తెగ ఆరాట పడుతున్నారట. ఖాకీ డ్రెస్ వదిలి ఖద్దర్ చొక్కా ధరించాలని ఆరాటపడుతున్నారట. ఆ పోలీస్ ఉన్నతాధికారులకు పాలిటిక్స్ వైపు మనసు మళ్లింది. పార్లమెంట్‌లో అడుగు పెట్టాలని తెగ ఆరాట పడుతున్న వారికి.. రిజర్వేషన్లు కలిసి వస్తుండడంతో ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఒక్క ఛాన్స్ అంటూ ఇప్పటికే పార్టీ అధినేతలకు అర్జీ పెట్టుకున్నా పోలీస్ అధికారులు. మనసులో మాట పార్టీ దూతల చెవినవేసిన వేశారట. అధినేతల నుంచి కబురు వస్తే చాలు కదనరంగంలోకి దిగేందుకు రెఢి అయ్యారట.ఇప్పుడు అన్ని ప్రధాన రాజకీయ పార్టీల్లో పార్లమెంట్ ఎన్నికల హడావుడి మొదలైంది. బలమైన అభ్యర్థులను బరిలోకి దింపేందుకు పార్టీ నాయకత్వం కసరత్తు చేస్తుంది. జనరల్ స్థానాల్లో ధనబలం.. ప్రజా బలం ఉన్న నేతలు ఇప్పటికే సమరానికి సిద్ధమయ్యారు. లోక్ సభ ఎన్నికల కోసం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మూడు పార్టీల్లో టిక్కెట్టు కోసం ఆశావాహులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ అధిష్టానం ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారు. అయితే వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఇప్పుడు ఆ పోలీస్ అధికారులే హాట్ టాపిక్ అయ్యారు. టిక్కెట్ కోసం ఆరాపడుతున్న పోలీస్ బాస్‌లకు.. టిక్కెట్టు రేసులో పార్టీ శ్రేణుల నుండి విమర్శలు మూట కట్టుకుంటూ జనంలో మాత్రం చర్చగా మారారు.ఇక రిజర్వుడ్ స్థానాల్లో మాత్రం బలమైన అభ్యర్థులను బరిలోకి దింపేందుకు పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే పోలీస్ అధికారులు కొందరు టిక్కెట్ కోసం తెగ ఆరాట పడుతున్నారు. రిజర్వుడ్ వరంగల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కోసం అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి శోభన్ కుమార్ విపరీతంగా ప్రయత్నాలు చేస్తున్నారట. ఐ జి బాధ్యతలు నిర్వహిస్తున్న సుదీర్ బాబు కోసం కూడా కాంగ్రెస్ పార్టీలో ఒక వర్గం ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. బీజేపీ నుండి రిటైర్డ్ డి.ఐ.జి కృష్ణ ప్రసాద్ టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారట.ఒకవైపు పోలీస్ అధికారులు టిక్కెట్ కోసం తెగ ఆరాట పడుతుంటే, మరో స్థానం నుండి జిల్లా రిజిస్ట్రార్ హరికొట్ల రవి టిక్కెట్ రేసులో విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారట. ఇప్పటికే సోనియాగాంధీ, రాహుల్ గాంధీని కలిసి టిక్కెట్ కోసం అర్జీ పెట్టుకున్న జిల్లా రిజిస్ట్రార్ వరంగల్ పార్లమెంట్ లో చర్చగా మారారు. కాంగ్రెస్ టిక్కెట్ కోసం వీరంతా విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. కానీ మరోవైపు ఇండియా కూటమిలో భాగంగా ఈ సీటు కమ్యూనిస్టులకు కేటాయిస్తారని ప్రచారం జరుగుతుంది. రిజర్వుడ్ స్థానం మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలోనూ ఇదే సీన్..ఎస్ పి స్థాయి అధికారి నాగరాజు టిక్కెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారట. మరోవైపు కాశీరాం కూడా ఇదే స్థానం నుండి టిక్కెట్ రేసులో ఉన్నారట. అయితే టిక్కెట్ కోసం పోటీ పడుతున్న వీరందరికీ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజే స్ఫూర్తి. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా రిటైర్డ్ అయిన వెంటనే ఆయనకు అవకాశం తలుపు తట్టిఎమ్మెల్యే అయ్యారు. ఆయన్ను రోల్ మోడల్ గా తీసుకుని వీరంతా ప్రయత్నాలు చేస్తున్నారట.టిక్కెట్ రేసులో పోలీస్ అధికారుల ఆరాటం చూసి జనం నివ్వేరపోతున్నారు. పార్టీ గెలుపు కోసం ఇంతకాలం శ్రమించిన ఆశావహులు ఇప్పుడు నోటికాడి బుక్క ఎవరు ఎగురేసుకుపోతారో అనే సందిగ్ధంలో తలలు పట్టుకుంటున్నారట. మరి పార్టీ పెద్దల నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి..!

## పన్ను వసూలుపై దృష్టి పెట్టండి

- కీలక శాఖలపై సీఎం రివ్యూ
- అధికారులకు ఆదేశాలు



**టి మీడియా, ఫిబ్రవరి 26,హైదరాబాద్:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక శాఖలపై కసరత్తులు చేస్తున్నారు. ముఖ్య శాఖలపై సమగ్రంగా రివ్యూ చేస్తూ చేయాల్సిన మార్పులు, చేర్పులపై ద్రుష్టి సారిస్తున్నారు. అంతేకాదు.. అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులను ఆదేశిస్తున్నారు. తాజగా ఇవాళ 2023-24 సంవత్సరానికి సంబంధించి వాణిజ్య పన్నులు, ఆబ్కారీ, రిజిస్ట్రేషన్లు, రవాణా, గనులు, భూగర్భ వనరుల శాఖ పన్ను వసూళ్లపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పన్ను వసూళ్లలో నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని అన్ని శాఖలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాణిజ్య పన్నుల శాఖలో పన్ను లక్ష్యానికి, రాబడికి మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఎందుకు ఉందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గతేడాది వరకు జీఎస్టీ పరిహారం కింద రూ.4 వేల కోట్లకుపైగా చెల్లించలేదని, దాని గడువు ముగియడంతో ఆ నిధులు రాకపోవడంతో రాబడిలో వ్యత్యాసం కనిపిస్తోందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాల నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మద్యం సరఫరా, విక్రయాలకు సంబంధించిన లెక్కలు తేడాలు ఉంటున్నాయని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.ప్రతి డిస్టలరీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సరఫరా వాహనాలకు జీపీఎస్ అమర్చి వాటిని ట్రాకింగ్ చేయాలని, బాటిల్ ట్రాకింగ్ సిస్టం ఉండాలని, మద్యం సరఫరా వాహనాలు వే బిల్లులు కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌తో పాటు గతంలో నమోదు చేసిన పలు కేసుల పురోగతిపై నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష సందర్భంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. అదే సమయంలో తమ శాఖలోనూ అదే పరిస్థితి నెలకొందని వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ డాక్టర్ టి.కె.శ్రీదేవి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆదాయాన్ని తెచ్చే శాఖలకు సొంత భవనాలు లేకపోవడం సరికాదని, ప్రస్తుత అవసరాలకు అనుగు ణంగా నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించుకోవాలని సూచించారు. ఇసుక విక్రయాలపై సమగ్ర విధానం, వే బిల్లులతో పాటు ఇసుక సరఫరా వాహనాలకు ట్రాకింగ్, టీఎస్ ఎండీసీతో పాటు గనుల శాఖలో పలువురు అధికారులు ఒకే పోస్టులో ఏళ్ల తరబడి ఉండటంపై సీఎం రివ్యూ చేసి కీలక ఆదేశాలు జారీ చేశారు.



## సింగరేణి కార్మికులకు సీఎం భరోసా

- బీమా పథకాన్ని ప్రారంభించిన రేవంత్


**టి మీడియా, ఫిబ్రవరి 26,హైదరాబాద్:**
సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా పథకాన్ని ప్రారంభించారు. బీమా పథకం ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ పాల్గొన్నారు. ఇప్పటి వరకు కోటి ప్రమాద బీమా పథకం కేవలం సైనికులకు మాత్రమే ఉండేదని సింగరేణి ఎండీ బలరాం స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి కూడా రూ. 40 లక్షల బీమా పథకం అమలు చేయడం గొప్ప నిర్ణయమన్నారు. 43 వేల మందికి ఈ బీమా పథకం వర్తిస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికులకు సరైన న్యాయం జరగలేదన్నారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

## 31,000 మంది ఉక్రెయిన్ సైనికులు మృతి : జెలెన్‌స్కీ

**టి మీడియా, ఫిబ్రవరి 26,కీవ్:**
రష్యా దాడి వల్ల తమ దేశానికి చెందిన 31 వేల మంది సైనికులు చనిపోయినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ తెలిపారు. అయితే రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంలో ఎంత మంది సైనికులు గాయపడ్డారన్న విషయాన్ని వెల్లడించబోనని జెలెన్‌స్కీ చెప్పారు. ఎందుకంటే ఆ అంశం రష్యా సైన్యానికి ఊతం ఇచ్చినట్లుగా ఉంటుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ అధికారికంగా మృతుల సంఖ్యను వెల్లడించిన సందర్భాలు తక్కువే. కానీ కొందరి అంచనాల ప్రకారం ఆ సంఖ్య భారీగానే ఉంటుందని భావిస్తున్నారు.ఆదివారం జెలెన్‌స్కీ మృతుల వివరాలను వెల్లడించారు. మృతుల సంఖ్యపై రష్యా తప్పుడు సమాచారం ఇస్తోందని, అందుకే మృతి చెందిన ఉక్రెయిన్ సైనికుల సంఖ్యను ప్రకటించినట్లు జెలెన్‌స్కీ చెప్పారు. తాజా యుద్ధంలో ఇప్పటి వరకు



31000 మంది ఉక్రెయిన్ సైనికులు చనిపోయారని, మూడు లక్షలో లేక లక్షన్నరో కాదు అని ఆయన అన్నారు. పుతిన్ బృందం చెబుతున్నది నిజం కాదు అని, కానీ తమకు జరిగిన నష్టం తీవ్రమైందే అని ఆయన అన్నారు. యుద్ధంలో సాధారణ పౌరులు చనిపోయిన సంఖ్యను ఆయన వెల్లడించలేదు. కానీ రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ భూభాగంలో వేలసంఖ్యలో పౌరులు మృతిచెందినట్లు భావిస్తున్నామని అన్నారు. హత్యకు గురైనవారు, వేధింపులకు గురైనవారు, డిపోర్టేషన్‌కు గురైన వారి సంఖ్య తెలియదన్నారు.రష్యా దాడిలో సుమా రు 70 వేల మంది ఉక్రెయిన్ సైనికులు మృతి చెందినట్లు గత ఆగస్టులో అమెరికా తెలిపింది. సుమారు లక్షా 20 వేల మంది గాయపడి ఉంటారని పేర్కొన్నది. అయితే ఈ యుద్ధంలో రష్యాకు చెందిన 1,80,000 మంది సైనికులు మృతిచెందారని జెలెన్‌స్కీ తెలిపారు. వేల సంఖ్య లో రష్యన్లు గాయపడినట్లు ఆయన చెప్పారు.రష్యా సైన్యంలో ఉన్న 45 వేల మంది మృతిచెంది ఉంటారని, వారికి సంబంధించిన వివరాలను ఓ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు ఓ మీడియా ద్వారా తెలుస్తోంది. రష్యా సైనికుల మృతిపై బ్రిటన్ రక్షణ శాఖ కూడా ఓ ప్రకటన చేసింది. సుమారు మూడు న్నర లక్షల మంది రష్యా సైనికులు ప్రాణాలు కోల్పోయి ఉంటారని బ్రిటన్ వెల్లడించింది.




## లే అవుట్‌ల క్రమబద్ధీకరణకు గ్రీన్‌సిగ్నల్

- రేవంత్ ప్రభుత్వం నిర్ణయం..

**టి మీడియా, ఫిబ్రవరి 26,హైదరాబాద్:**
తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, లేఅవుట్‌ల క్రమబద్ధీకరణకు సంబంధించి గుడ్ న్యూస్ చెప్పింది. సరైన అనుమతులు లేని లేఅవుట్లను క్రమబద్ధీకరించుకునేందుకు గత ప్రభుత్వ హయాంలో ప్రత్యేక అవకాశం కల్పించింది. అప్పుడు 25 లక్షలకు పైగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు వచ్చాయి. అయితే క్రమబద్ధీకరణ చేపట్టే క్రమంలో న్యాయస్థానాల్లో వ్యాజ్యాలు దాఖలు కావడంతో ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పుడు వాటిని క్రమబద్ధీకరించునే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది. కోర్ట్ పరిధిలో ఉన్న భూములతో పాటు ప్రభుత్వ, దేవదాయ, వక్ఫ్ బోర్డ్ భూముల్లో ఉన్న లేఅవుట్లు మినహా మిగిలిన భూముల్లో ఉన్న లేఅవుట్లను క్రమబద్ధీకరించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దరఖాస్తుదారులకు మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. దీని ద్వారా 10వేల కోట్ల మేర ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.. ప్రభుత్వ నిర్ణయంతో 20లక్షల మంది దిగువ, మధ్యతరగతికి చెందిన దరఖాస్తుదారులకు మేలు జరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంతకుముందు క్రమబద్ధీకరణ నిలిచిపోవడంతో.. ఎల్‌ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకుని మళ్లీ భవననిర్మాణ అనుమతులు పొందేందుకు చాలామంది సన్నద్ధమవుతున్నారు.

## తెలంగాణలో 28 నుంచి ఇంటర్ పరీక్షలు

- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

**టి మీడియా, ఫిబ్రవరి 26,హైదరాబాద్ :**
ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు బోర్డు కార్యదర్శి శృతి ఓఝా తెలిపారు. పరీక్షల కోసం 1,521 సెంటర్లను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్షలకు మొత్తం 9లక్షల 80 వేల



978 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరం నుంచి 4,78,718 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం పరీక్షకు 4,44,189 మంది, సెకండియర్ ప్రయివేట్‌లో 58,071 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షల కోసం 1,521 చీఫ్ సూపరింటెండెంట్, 27,900 ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. 75 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 200 మంది సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షల సందర్భంగా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని సంస్థను కోరినట్లు తెలిపారు. పరీక్షలా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ పరికరాలు, ఎలాంటి అదనపు పేపర్స్‌కు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంచినీటి సదుపాయంతో పాటు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్షకు ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని స్పష్టం చేశారు. విద్యార్థులంతా తప్పనిసరిగా పరీక్షా కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని సూచించారు. ఇప్పటికే %ంఎఅవ.ష్ట్రస్త్ర.ప్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చర్యలుంటాయన్నారు.



## పాలస్తీనా ప్రధాని రాజీనామా

**టి మీడియా, ఫిబ్రవరి 26,హైదరాబాద్ :**
పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే రాజీనామా చేశారు. గాజాతో పాటు వెస్ట్ బ్యాంకులో హింస తీవ్రతరమవుతోన్న నేపథ్యంలో తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడు మొహమూద్ అబ్బాస్‌కు రాజీనామా లేఖను అందజేశారు. "గాజా స్ట్రిప్‌పై దురాక్రమణకు సంబంధించి చోటుచేసుకుంటున్న పరిణామాలు వెస్ట్‌బ్యాంక్, జెరుసలేంలలో హింసాత్మక ఘటనలు తీవ్రతరమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నా. రాజీనామాను అధ్యక్షుడికి అందజేశాను' అని పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే పేర్కొన్నారు. హమాస్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేస్తోన్న పోరు ముగిసిన తర్వాత.. ఇక్కడ రాజకీయ ఏర్పాట్ల గురించి పాలస్తీనియన్లలో ఒక ఏకాభిప్రాయం ఏర్పడటానికి వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అయితే, రాజీనామా ఆమోదంపై అధ్యక్షుడి నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. పాలస్తీనా ఇన్వెస్టిమెంట్ ఫండ్ ఛైర్మన్‌గా ఉన్న మొహమ్మద్ ముస్తఫాను నూతన ప్రధానిగా నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది.




## రైతుబంధు, రైతుబీమా కుంభకోణం

- ఏఈవో అరెస్ట్

**టి మీడియా, ఫిబ్రవరి 26,హైదరాబాద్:**
రైతుబంధు, రైతుబీమా కుంభకోణంలో రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండల వ్యవసాయ విస్తరణ అధికారి ) గోరేటి శ్రీశైలంతోపాటు మరో వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఏఈవోతోపాటు క్యాబ్ డ్రైవర్ ఓదెల వీరాస్వామిని అదుపులోకి తీసుకున్నట్లు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి చెప్పారు. ఏఈవో శ్రీశైలం కొందుర్గ్ మండలంలోని కొన్ని గ్రామాలకు ఇన్‌చార్జ్‌గా ఉన్నారని, రైతులు చనిపోయినట్లు ధ్రువపత్రాలు పెట్టి నిధులు మళ్లించుకున్నట్లు గుర్తించామన్నారు. అమాయకులను అక్కంగా చేసుకుని ఫేక్ డాక్యుమెట్లు తయారు చేస్తున్నారని తెలిపారు. చనిపోయిన వారి పేరుతో రెండోసారి డబ్బులు తీసుకుంటారని పేర్కొన్నారు. గత నాలుగేండ్లుగా 20 మంది రైతుల పేరుతో రూ.2 కోట్లు కాజేశారని వెల్లడించారు. ఫోర్జరీ చేస్తున్నారని గ్రహించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు.రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మండలం కొందుర్గు మండల వ్యవసాయ శాఖ పరిధిలోనూ రైతుబంధు నిధులు పక్కదారి పట్టినట్టు తెలిసింది. రైతుల పేరిట నకిలీ పత్రాలను సృష్టించి వాటికి బ్యాంకు ఖాతాలు తెరిచి నిధులను దుర్వినియోగం చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా రైతు బీమా సొమ్మునూ కాజేసినట్టు తెలుస్తున్నది. ఒకే ఖాతాకు రైతుబంధు, రైతుబీమా నిధులు వెల్లడంతో అనుమానం వచ్చిన సంబంధిత శాఖ అధికారులు లోతుగా విచారిస్తున్నారు.

## చంద్రబాబు కేసు విచారణ 3 వారాలు వాయిదా

**టి మీడియా, ఫిబ్రవరి 26,హైదరాబాద్ :**
స్కిల్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలన్న ఏపీ ప్రభుత్వ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. చంద్రబాబు బెయిల్ రద్దు కేసు విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది భారత అత్యున్నత న్యాయస్థానం. స్కిల్



డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని సుప్రీంకోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. చంద్రబాబు ఫ్యామిలి మెంబర్ దర్యాప్తు అధికారులను బహిరంగంగా బెదిరిస్తున్నారని సీఐడీ తరఫు న్యాయవాది ముఖుల్ రోహత్గీ పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ క్రమంలో.. చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. కాగా.. కౌంటర్ దాఖలు చేసేందుకు చంద్రబాబుకు రెండు వారాల సమయం ఇచ్చింది సుప్రీంకోర్టు. తదుపరి విచారణను మూడు వారాల తర్వాత చేపడతామని జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం పేర్కొంది.

## విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మంత్రి దుద్దిళ్ళ

**టీ మీడియా, ఫిబ్రవరి 26 గోదావరిఖని :**



హైదరాబాదులోని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శివుని విగ్రహ ప్రతిష్ఠాపనకార్యక్రమంలో సోమవారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యేకు దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధర హామీ మాటను నిలబెట్టుకోవాలి

**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**



కేంద్ర ప్రభుత్వం రైతులు పండించే పంటలకు కనీసం మద్దతు ధరకు చట్టపరమైన హామీని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్, కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయాబ్ ఖాన్ కోరారు. సోమవారం ఆత్మకూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనీసం మద్దతు ధరకు చట్టబద్రత కల్పించాలని ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమానికి సంఘీభావంగా హైదరాబాదులో 28వ తేదీ నాడు యల్ బి స్టేడియం నుండి నక్లిస్ రోడ్డు వరకు జరిగే ర్యాలీలో కిసాన్ కాంగ్రెస్ తరపున పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము. రైతులు తమ హక్కుల కోసం పోరాడుతుంటే బిజెపి ప్రభుత్వం దాడులు చేయడం మానుకోవాలని స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగా రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని రైతులపై పెట్టిన ఆ క్రమం కేసులు ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. గతంలో హామీ ఇచ్చిందో 23 రకాల పంటల దిగుబడులకు ఎం ఎస్ పి కి చట్టపరమైన హామీని నెరవేర్చాలని రైతులు అడుగుతుంటే దాడులు చేయడం తగదు. ఈ ర్యాలీలో కార్మిక, విద్యార్థి, మేధావులు పాల్గొని బిజెపి నిరంకుశ పాలనను నిలదీయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగమ్ యాదవ్, ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్, రహమతుల్లా, యూత్ అధ్యక్షుడు తులసి రాజ్, నల్గొండ శ్రీనివాసులు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, భగవంతు, భాస్కర్, కృష్ణయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ విలువలను కాపాడుకుందాం

- జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె మహేష్

**టీ మీడియా, ఫిబ్రవరి 26, రేవల్లి :**



వనపర్తి జిల్లా రేవల్లి మండలం బండరావిపాకుల గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే రాజ్యాంగాన్ని సంరక్షిస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె మహేష్ అన్నారు. పార్టీ నాయకులతో కలిసి బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించుకుందాం భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే గోడ పత్రికను సోమవారం విడుదల చేశారు. %ఎ%ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ దేశంలో భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నది. భారత రాజ్యాంగం రక్షించబడాలంటే అది కేవలం బహుజన సమాజ్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. దేశంలో అరాచక పాలన నడుస్తుందని ఈసారి బిజెపి గెలిస్తే దేశంలో అరాచకాలు పెరిగిపోతాయని రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉంది కాబట్టి బహుజన సమాజ్ పార్టీకి ఓటు వేసి తప్పకుండా మన రాజ్యాంగాన్ని సంరక్షించుకుందామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల ప్రధాన కార్యదర్శి మధు, కార్యదర్శి పూర్ణకంటి దేవేందర్, బూత్ కమిటీ ప్రెసిడెంట్ పూర్ణ కంటి యాదగిరి, సైదులు, సురేందర్, బాబు, రామ లక్ష్మణ్, మిద్దె రాంచరణ్, టియాన్, నరేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**




వనపర్తి పట్టణం ప్రభుత్వ పాఠశాల బాలల హక్కులు వారి యొక్క రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమంలో రాజు చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ మాట్లాడుతూ బాల బాలికలు తప్పనిసరిగా చదువుకోవాలని వారి యొక్క చదువుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని కోరారు. అదే విధంగా మధ్యలో బడి మానేసి బడి బయట ఉన్న ఉన్న విద్యార్థులను గుర్తించి వారిని తిరిగి పాఠశాలలకు వెళ్లే విధంగా చూడాలని అలాంటివారు ఎవరైనా ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా తెలిపారు. అదేవిధంగా 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే వారు చట్ట ప్రకారం చర్యలకు గురి అవుతారు. అదేవిధంగా 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న అమ్మాయికి 21 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న అబ్బాయికి పెండ్లి చేసిన వారిపై బాల్య వివాహ చట్టం ప్రకారం పెండ్లి జరిపించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో స్వరూప కౌన్సిలర్ ఐసిపిఎస్, జీవిత ఐసిపిఎస్ సోషల్ వర్కర్, బాలరాజు చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్, అమర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పొరపాట్లకు తావు లేకుండా కలసి కట్టుగా ప్రెస్ క్లబ్‌ను నడిపించాలి

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన నూతన ప్రెస్ క్లబ్ పొరపాట్లకు తావు లేకుండా కలసి కట్టుగా ప్రెస్ క్లబ్ ను నడిపించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. సోమవారం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు అంబటి స్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిని ఆయన నివాస గృహం దగ్గర కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుని ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం జర్నలిస్టులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో జరిగిన తప్పులను జరుగకుండా చూసుకోవాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. మనం చేసే పనులు న్యాయబద్ధంగా ఉండాలన్నారు. అయితే, ఈసందర్భంగా వనపర్తి జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు వనపర్తిలో ఇటీవల ఇండ్ల నిర్మాణంలో జరిగిన అక్రమాలు ఒంటి అనేక విషయాలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు స్వామి ఎమ్మెల్యే తో చర్చించడం జరిగింది. అర్హులైన జర్నలిస్టు లందరికి న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ వనపర్తి జీటీవీ గౌతమ్ న్యూస్ ఛానల్ ప్రతినిధి కే రవిశంకర్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు జర్నలిస్టులు లింగన్ గౌడ్, బి టివి బుద్ధారం రవికుమార్, టీ మీడియా బ్యూరో గంధం రవికుమార్, రామకృష్ణ, హుస్సేన్ మాదిగ, భక్తరాజు, రామకృష్ణారెడ్డి నరసింహారాజ్, రామకృష్ణ రవి ప్రవీణ్ కుమార్ ప్రవీణ్ శేఖర్, సాయిరాం పూరి సురేష్, స్వామి , విష్ణు రాము అశోక్ రెడ్డి ఖలీల్, ప్రవీణ్, చక్రి, ముంత రవి, పవన్ కుమార్, ఎర్ర మౌని బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డికి మాజీ మంత్రి నివాళులు

**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని 30వ వార్డుకు చెందిన రిటైర్డ్ టీచర్ ధర్మారెడ్డి మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి పార్థీవ దేహాన్నికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిరంజన్ రెడ్డి వెంట వైస్ చైర్మన్ వాకిటి. శ్రీధర్, కౌన్సిలర్ కంచె.రవి, కోళ్ల.వెంకటేష్, ఉంగ్లమ్ . తిరుమల్ ఉన్నారు.

## ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా అడిషనల్ ఎస్పి రామదాసు తేజావత్

**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**



శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశానుసారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పి రామదాసు తేజోవత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది. జిల్లా నలుమూలల నుండి మొత్తం 10 ఫిర్యాది దారులు రావడం జరిగినది. భార్యాభర్తల ఫిర్యాదులు 4, భూ తగాదా ఫిర్యాదులు 6.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కూలీలను ఆదుకోండి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**టి మీడియా, ఫిబ్రవరి 26,అనంతపురం :**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించి ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం తెల్లవారుజామున మిరప కోతకు వజ్రకరూరు నుండి పాల్తూరుకు వెళుతున్న వ్యవసాయ కూలీల వాహనం బోల్తా పడి 40 మంది కూలీలు గాయపడ్డారు. వీరిలో తీవ్రంగా గాయపడిన 12 మందిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో వీరిని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ నల్లప్ప, ఎం.బాల రంగయ్య, నగర కార్యదర్శులు ఆర్వీ నాయుడు, రామిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ %ూ% జిల్లాలో కరువు పరిస్థితుల వల్ల గ్రామాల్లో పనులు లేక వలసలు వెళ్లడం పెరిగిందన్నారు. రెండు వందల రూపాయల కూలీ కోసం వజ్రకరూరు నుండి విడపనకల్ మండలం పాల్తూరు గ్రామానికి కూలీలు వెళుతుండటం కరువు తీవ్రతకు నిదర్శనమని అన్నారు. ఇరుకైన వాహనాల్లో ఎక్కువమంది కూలీలు పనుల కోసం వెళ్లడం, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పెద్ద సంఖ్యలో పేదలు ప్రాణాలు కోల్పోవడం, తీవ్రంగా గాయపడడం జరుగుతుందన్నారు గ్రామీణ ఉపాధి పనులకు కేంద్రం నిధుల కోతకోస్తే వాటిని సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఉరవకొండ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యవసాయ కూలీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరారు.

గాయపడిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు ప్రకాష్, వలి బాబు, సురేష్ , జీవ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు కల్పించండి

- మంత్రి పొన్నంకు విన్నవించిన 2012 బ్యాచ్ ఎస్ఐలు

**టి మీడియా, ఫిబ్రవరి 26,హైదరాబాద్:**




తమ బ్యాచ్ కు చెందిన కొంతమంది ఎస్సై లకు మూడేళ్ల కిందట పదోన్నతి కల్పించారని, తమకు కూడా పదోన్నతులు కల్పించాలని 2012 బ్యాచ్ కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్లు రాష్ట్ర మంత్రి, కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు పొన్నం ప్రభాకర్ కు విన్నవించారు. సోమవారం మంత్రిని కలిసి 317 జీవో వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని విన్నవించారు. 2012 బ్యాచ్ లో వరంగల్ జోన్ నుండి 146మంది ఎస్ఐలుగా ఎంపికయ్యామని, తమ బ్యాచ్ కు చెందిన 46మందికి మూడేళ్ల కిందట పదోన్నతి లభించిందని వివరించారు. ఒకే బ్యాచ్ లో ఎంపికైన తమకు తీరని అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. పాత సీనియార్టీ ప్రకారం తమకు ఎస్ఐ నుండి ఇన్స్పెక్టర్ పదోన్నతి కల్పించాలని, తమకు జరిగిన అన్యాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. పోలీస్ శాఖలో ఒక స్థాయిలో ఆరు సంవత్సరాలు పనిచేస్తే పై స్థాయి పదోన్నతికి అర్హులవుతారని 12 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నా తమకు పదోన్నతులు రాలేదని వాపోయారు. సమస్య నిన్న మంత్రి సానుకూలంగా స్పందించారని, 2012 బ్యాచ్ సబ్ ఇన్స్పెక్టర్లకు జరిగిన అన్యాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చినట్లు ఎస్సైలు పేర్కొన్నారు.

## రమణ దీక్షితులపై వేటు

- టిటిడి పాలకమండలి నిర్ణయం

**టి మీడియా, ఫిబ్రవరి 26,తిరుమల :**



ఇటీవల వివాదస్పద వ్యాఖ్యాలు చేసిన మాజీ ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులపై టిటిడి వేటు వేసింది. ఈ మేరకుతిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి నిర్ణయం తీసుకున్నట్లు చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో నేడు పాలక మండలి సమావేశం జరిగింది. సమావేశం అనంతరం చైర్మన్ భూమన తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. ఇక నుంచి ప్రతి ఏటా ఫిబ్రవరి 24న తిరుపతి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆరు రోజుల క్రితం రమణదీక్షితులు టీటీడీ అధికారులు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అహోబిలం మఠం, టీటీడీ జీయలర్‌లపై నీచాతినీచమైన ఆరోపణలు చేశారని, దీంతో రమణ దీక్షితులును ఉద్యోగం నుంచి తొలగిస్తూ నిర్ణయించినట్లు చైర్మన్ భూమన తెలిపారు. కాగా, దేవస్థానం ఉద్యోగులకు బోర్డు శుభవార్త చెప్పింది. 4736 ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, 4200 కార్పొరేషన్ ఉద్యోగులతో కలిపి 9వేల మందికి జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

## జమ్ములమ్మను దర్శించుకున్న డికే అరుణ

**టి మీడియా, ఫిబ్రవరి 26,గద్వాల :**



జమ్ములమ్మ అమ్మవారిని ఇవాళ ఉదయం డీకే అరుణ దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నట్లు చెప్పారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతించి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు డీకే అరుణ సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేసి అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**



నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 181 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి. అనంతరం మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలోని రైల్వే అండర్ పాస్ రోడ్ పున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ , మండల గ్రామ పెద్దలు రాయచూర్ రైల్వే జోన్ అధికారులు వివిధ పార్టీల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**



ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తు అర్జీలను స్వయానా స్వీకరించు కున్న వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదు దారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు (నేడే సోమవారం) ప్రజావాణికి 62 ఫిర్యాదులు వచ్చినట్లు వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, సి. పి. ఓ. వెంకట్ రమణ, జడ్పీ సీఈఓ యాదయ్య, వివిధ శాఖల అధికారులు అర్జీదారులు తదితరులు ఉన్నారు.

## జల్సాలకు అలవాటుపడి గుడిలో చోరి

- చాకచక్యంగా దొంగల పట్టివేత
- ఎస్సై ని అబినందించిన ఏసిపి కృష్ణ

**టీ మీడియా, పిబ్రవరి 26, ధర్మారం :**




ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలో ఇటీవల శ్రీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో23వ తేదీ శుక్రవారం రోజు గుడిలో దొంగలు పడి హుండిని దోచుకెళ్ళిన విషయం విధితమే పోలీస్ లకు అందిన సమాచారం మేరకు దొంగతనానికి పాల్పడిన ఇద్దరు దొంగలని ఎస్ఐ సత్యనారాయణ చాక చక్యంగా పట్టుకున్నా సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి కృష్ణ మాట్లాడుతూ.. ఎస్ ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బృందం డాగ్ స్క్వాడ్ సహాయంతో నేరస్తుల పరిశీలన, క్లూస్ టీం వేలిముద్రల సేకరణ సీసీ కెమెరాల ఆధారంగా నిందుతులను చాక చక్యంగా పట్టుకున్నారు అని. ఇదే క్రమంలో దొంగతనం చేసిన నిందితులు అయిన మానుపటి రాజు తండ్రి ఎల్లయ్య 47సం. ఎరుకల, గ్రామం ఉప్పరపల్లి, మండలం ఓదెల, ప్రస్తుతం సుభాష్ నగర్ పెద్దపల్లి లొ ఉంటున్నాడు ఇతని తో పాటు ఇతనికి వరుసకు కొడుకు అయిన ఉమేష్ దిగంబర్ పులివార్ తండ్రి దిగంబర్,19 సం, ముదిరాజ్, పొందూర్ణ వి%డ%ఎమ్, చంద్రాపూర్ జిల్లా, మహారాష్ట్ర, ప్రస్తుతం సుభాష్ నగర్ పెద్దపల్లిలొ వుంటూ ఇద్దరు కలిసి జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించు కుని. ఒక టివిఎస్ మోపెడ్ తీసుకుని దొంగతనం చేయాలని తిరుగుతూ దొంగతుర్ది గ్రామానికి వచ్చి గ్రామ శివారులో గల గోదా సమేత వెంకటేశ్వర స్వామి గుడి వద్దకు వెళ్లి ఉమేష్ నీ ఎవరు రాకుండా చూడాలని చెప్పి రోడ్డు వద్ద ఉంచి, రాజు గుడి తలుపుల తాళం ను బండ రాయి తో పగుల గొట్టి లోపలికి వెళ్ళి మండపం లో గల రెండు హుండిలను దొంగతనం చేసి తీసుకు పోయియారు. ఆ తర్వాత హుండీ లను దొంగతుర్తి గ్రామ శివారులో దాచి పెట్టి వెళ్లి, మల్లి సోమవారం ఉదయం హుండీ లను ఒక చీరలో ఎవరికి కనపడకుండా పెట్టుకుని టీవీఎస్ మోపెడ్ పైన వెళ్తుండగా ఎస్సై సత్యనారాయణ తో పాటు ధర్మారం పోలీస్ బృందం దొంగతుర్తి గ్రామ శివారులో దొంగలను పట్టుకుని వారి వద్ద నుండి రెండు హుండీలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. హుండీలు లెక్కించగ అందులో 20,063/- ఉన్నట్లు తెలిపారు. గతంలో నిందితుల మీద పందులను ఎత్తుకెళ్లిన కేసులో కూడ నిందుతులుగా వున్నారు తెలిపారు, అలాగే గుడిలో కాకి ప్రమాదవశత్తు చనిపోయింది తప్ప దానిమీద ఎలాంటి అపోహలు లేవని మూఢనమ్మకాలు విడనాడాలని అన్నారు. దొంగలను పట్టుకోవడం లో చాక చక్యంగా వ్యవహరించిన ధర్మారం ఎస్ఐ టి.సత్యనారాయణ, కానిస్టేబుల్ రాజు, ప్రభాకర్, సతీప్, రమేష్, తిరుపతి లను ఎ.సిపి జి.కృష్ణ, సి ఐ ఆర్.కృష్ణ అభినందించారు.

## సీఎస్‌ను కలిసిన జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎస్ శాంతికుమారిని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మర్యాద పూర్వకంగా కలిచారు.

## సేంద్రియ ఉత్పత్తులను ఆదరించాలి

- మంత్రి కొండా సురేఖ

**టి మీడియా, ఫిబ్రవరి 26హైదరాబాద్ :**



అటవీ కళాశాల, పరిశోధనా సంస్థఆధ్వర్యంలో శాస్త్రీయంగా పెంచుతున్న తేనెటీగల కేంద్రం నుంచి తయారు చేసిన ఆర్గానిక్ (సేంద్రియ) తేనెను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. సేంద్రియ ఉత్పత్తులను ఆదరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతులకు తేనెటీగల పెంపకం, ఆదాయ అభివృద్ధిపై శిక్షణను ఇచ్చేందుకు హైదరాబాద్ శివారు ములుగులో ఉన్న ఫారెస్ట్ కాలేజీలో ప్రత్యేక తేనెటీగల పెంపకం, ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు. రైతులతో పాటు ఔత్సాహిక వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, మహిళలకు తేనెటీగల పెంపకంపై వారం రోజుల శిక్షణా కార్యక్రమాలను ఫారెస్ట్ కాలేజీ అందిస్తున్నది. సెంటర్ ఆధ్వర్యంలో పూర్తి సేంద్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేసిన తేనెను 'వైల్డ్ ఫ్లేవర్స్' బ్రాండ్ పేరుతో ఫారెస్ట్ కాలేజీ అందుబాటులోకి తెస్తున్నది. ములుగు ఫారెస్ట్ కాలేజ్‌లో త్వరలో ఒక తేనె విక్రయ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు డీన్ ప్రియాంక వర్గీస్ తెలిపారు. కార్యక్రమంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియల్, ఫారెస్ట్ కాలేజీ డీన్ ప్రియాంక వర్గీస్ పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో దంపతులు మృతి

**టి మీడియా, ఫిబ్రవరి 26,బొంరాస్‌పేట :**



బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి దంపతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలంలోని బురాన్‌పూర్ గ్రామంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బురాన్‌పూర్‌కు చెందిన దంపతులు బోయిన లక్ష్మణ్(48), లక్ష్మి(42) వారి ఇంటి ముందున్న రేకుల షెడ్డు వద్ద బట్టలు ఆరేసేందుకు తీగలు ఏర్పాటు చేసుకున్నారు. సోమవారం ఉదయం బట్టలు ఆరేసే క్రమంలో వారు కట్టిన తీగకు విద్యుత్ ప్రసరించింది. దీంతో విద్యుత్ షాక్‌కు గురై దంపతులిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆ కాలనీకి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక లోపం కారణంగానే ఈ ఘటన జరిగినట్లు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఆ దంపతులకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుల నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి.


## ఊరికి దూరంగా ఓపెన్ జిమ్..

- ఓపెన్ జిమ్‌కు వెళ్లాలంటేనే జంకుతున్న జనం

**టీ మీడియా, పిబ్రవరి 26, ఎండపల్లి :**



ఎండపల్లి మండల కేంద్రంలోని గ్రామ శివారులో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఓపెన్ జిమ్ నిరూపయోగంగా మారింది. ఎండపల్లి నుండి కొండాపూర్ వెళ్లే మధ్యలో స్మశాన వాటిక దగ్గర ఈ జిమ్ నిర్మించారు. దీనితో గ్రామ ప్రజలు, యువకులు వ్యాయామం చేసుకోవడానికి ఇబ్బందికరంగా ఉంటుందని వాపోతున్నారు. కాగా శరీర దారుఢ్యం కోసం, మానసిక ప్రశాంతత కోసం చాలా మంది ఉదయం, సాయంత్రం జిమ్ లను ఆశ్రయించడం పరిపాటే కాని అలాంటి వారికి ఎండపల్లి గ్రామంలో విచిత్ర పరిస్థితి నెలకొంది. కాలినడకన కాస్త దూరం వెళ్లి జిమ్ చేద్దామంటే ప్రక్కనే స్మశాన వాటిక ఉండడంతో ప్రొద్దున్నే అక్కడికి వెళ్లాలంటే జనం జంకుతున్నారు. పైగా జిమ్ వెనకాలే (కోనోకార్పస్) చెట్లు ఉండటంతో కోనో కార్పస్ చెట్లు విషపూరితమని ప్రభుత్వం నిషేదించిన క్రమంలో జనాలు అక్కడ జిమ్ చేయాలంటే భయపడుతున్నారు. ఆదరా బాదరాగా స్మశాన వాటిక ప్రక్కన జిమ్ ఏర్పాటు చేశారని ఇప్పుడు నిరుపయోగంగా మారిందని వెంటనే ఎండపల్లి గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో గాని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం వద్దకు గాని జిమ్ ను మార్చాలని అధికారులను, ప్రజాప్రతినిధులను గ్రామస్తులు కోరుతున్నారు.



## ప్రజావాణి ఆర్జీల సత్వర పరిష్కారంపై సారించాలి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

**టి మీడియా, ఫిబ్రవరి 26హైదరాబాద్ :**

ప్రజావాణి ఆర్జీల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మేయర్‌తో పాటు డిప్యూటీ మేయర్, కమిషనర్‌కు విన్నవించారు. వచ్చిన విన్నపాలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో వ్యక్తిగత సమస్యలపై ఎక్కువ విన్నపాలు వస్తున్నట్లు వివరించారు.

ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన 70 విన్నపాలు రాగా వాటిని సంబంధిత అధికారులకు పంపించారు. ప్రజావాణికి ముందుగా కమిషనర్ రోనాల్డ్ రోజ్ ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను సంబంధిత అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, చంద్రకాంత రెడ్డి, యాదగిరి రావు, జయరాజ్ కెన్నెడీ, గీతా రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్‌స్ట్రోక్‌తో అమెరికాలో తెలంగాణ యువకుడు మృతి!

**టి మీడియా, ఫిబ్రవరి 26,హైదరాబాద్:**



విదేశాలకు వెళ్లి ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సాధించాలని ఎన్నో కలలుగన్నాడు ఆ యువకుడు. కొడుకు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తే చూసి ఆనందించాలని తల్లిదండ్రులు వేయి కళ్లతో ఎదురు చూశారు. కానీ వారి కలలు నెరవేరకుండానే అంతలోనే ఆ యువకుడిని మృత్యువు కబలించింది. బ్రెయిన్‌స్ట్రోక్ రూపంలో చిన్న వయసులోనే అనంతలోకాలకు వెళ్లిపోయాడు. వివరాలు ఇలా ఉన్నాయి..సికింద్రాబాద్ తిరుమలగిరికి చెందిన విశ్రాంత ఆర్టీవో తులసీరాజన్ పెద్దకుమారుడు బండా రుత్విక్‌రాజన్ (30) ఉన్నత చదువుల కోసం రెండేళ్ల క్రితం అమెరికా వెళ్లారు. అక్కడ టెక్సాస్ యూనివర్సిటీలో ఇటీవల ఎంఎస్ డిగ్రీ పూర్తి చేశారు. డిగ్రీ పట్టా చేతికివచ్చిన తర్వాత ఉద్యోగాన్వేషణలో రుత్విక్ బిజీగా ఉన్నాడు. తాజాగా అతను స్నేహితులతో కలిసి హోటల్‌లో భోజనానికి వెళ్లాడు. అక్కడ భోజనం చేస్తుండగా హఠాత్తుగా కిందపడి పోయాడు. వెంటనే స్నేహితులు అతడ్ని సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అతను బ్రెయిన్‌స్ట్రోక్‌తో మరణించినట్లు నిర్ధారించారు.

# ఇక ఆంధ్రకు ఆడను

- హనుమ విహారి సంచలన ప్రకటన

**టి మీడియా, ఫిబ్రవరి 26హైదరాబాద్ :**



భవిష్యత్‌లో ఆంధ్ర క్రికెట్ జట్టుకు ఆడబోనని హనుమ విహారి వెల్లడించాడు. తాను కెప్టెన్సీ వదులుకోవడానికి దారితీసిన పరిస్థితులను హనుమ విహారి ఓ ప్రకటనలో వివరించాడు. క్రికెట్‌లో ఏపీ రాజకీయ నేత జోక్యం ఉందని మనస్తాపం వ్యక్తం చేస్తూ ఇన్‌స్టాలో విహారి పోస్టు చేశారు. ఆత్మాభిమానం దెబ్బతిన్న చోట ఉండలేనని తెలిపాడు. కాగా విహారి ఇన్‌స్టా పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.కొన్ని వాస్తవాలను అందరికీ తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ ప్రకటన చేస్తున్నా. ఈ రంజీ సీజన్ లో ఆంధ్రా జట్టు బెంగాల్ టీమ్ తో ఆడినప్పుడు నేను కెప్టెన్ గా ఉన్నాను. ఆ సమయంలో ఆంధ్రా రంజీ టీమ్ లోని 17వ ఆటగాడిపై కోపంతో అరిచాను. దాంతో ఆ ఆటగాడు తన తండ్రికి ఫిర్యాదు చేశాడు. ఆ క్రికెటర్ తండ్రి ఒక రాజకీయనేత. నాపై చర్యలు తీసుకోవాలంటూ ఆయన క్రికెట్ సంఘంపై ఒత్తిడి తీసుకువచ్చాడు. ఆ మ్యాచ్ లో బెంగాల్ పై 410 పరుగులు ఛేదించి నెగ్గాం. బెంగాల్ జట్టు చిన్నాచితకా జట్టేమీ కాదు%ా% గతేడాది రంజీ ఫైనలిస్టు. అటువంటి జట్టుపై నెగ్గినప్పటికీ, కెప్టెన్‌గా నన్ను రాజీనామా చేయాలని చెప్పారు. నా తప్పేమీ లేకపోయినా కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలన్నారు. ఆ ఆటగాడి గురించి నేను వ్యక్తిగతంగా మాట్లాడింది కూడా ఏమీ లేదు. కానీ నాకంటే ఆ ఆటగాడే ముఖ్యమని క్రికెట్ అసోషియేషన్ భావించింది. గతేడాది తన శరీరానికి తగిలిన దెబ్బను కూడా లెక్కచేయకుండా ఒక్కచేత్తో బ్యాటింగ్ చేసిన ఆటగాడి కంటే, గత ఏడేళ్లలో ఆంధ్రా జట్టును ఐదు సార్లు నాకౌట్‌కు చేర్చిన ఆటగాడి కంటే క్రికెట్ సంఘానికి ఆ ఆటగాడే ముఖ్యం అయ్యాడు. నాకు ఈ పరిణామం ఎంతో వేదన కలిగించింది. అయినప్పటికీ ఈ సీజన్‌లో ఆడుతున్నానంటే అందుకు కారణం%ా% క్రికెట్‌పై నాకున్న గౌరవం, నా జట్టుపై నాకున్న గౌరవం. తాము ఏం చెబితే క్రికెటర్లు అది వినాలని, తమ వల్లే క్రికెటర్లు జట్టుకు ఎంపికై ఆడుతున్నారని క్రికెట్ అసోసియేషన్ భావిస్తుండడం విచారకరం. ఈ ఘటనపై నాలో నేనే బాధపడ్డాను కానీ ఇప్పటిదాకా బయటికి చెప్పుకోలేదు. అందుకే%ా% ఇక ఎప్పటికీ ఆంధ్రా టీమ్‌కు ఆడరాదని నిర్ణయించుకున్నాను. నాకు గౌరవం లేని చోట నేను ఉండలేను. ఆ జట్టు అంటే నాకు ఇష్టమే%ా% ప్రతి సీజన్‌కు మేం ఎంతో మెరుగవుతూ వస్తున్నాం%ా% కానీ మేం ఎదగడమే క్రికెట్ అసోసియేషన్ కు ఇష్టం లేనట్టుంది" అంటూ హనుమ విహారి తన ప్రకటనలో వివరించాడు.

# బిజెపిలోకి చేరిన కాంగ్రెస్ ఎంపి

**టి మీడియా, ఫిబ్రవరి 26,రాంచి :**



లోక్‌సభ ఎన్నికలకు ముందు సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపి గూటికి చేరుకుంటున్నారు. ఇప్పటికే పలువురు సీనియర్ నేతలు బిజెపిలోకి చేరిన సంగతి తెలిసిందే. తాజాగా జార?ండ్ సింగభూమ్ ఎంపి గీతా కోడా కాంగ్రెస్‌కి రాజీనామా చేసి సోమవారం బిజెపిలోకి చేరారు. ఈమె జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి మధు కోడా భార్య. ఈరోజు బిజెపి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ చీఫ్ బాబులాల్ మరాండీ సమక్షంలో ఆమె బిజెపిలోకి చేరి పార్టీ కండువా కప్పుకున్నారు. ఆమె తన రాజీనామా పత్రాన్ని కాంగ్రెస్ హైకమాండ్‌కు పంపినట్లు సమాచారం. జార?ండ్‌లో కాంగ్రెస్ జెఎంఎంతో పొత్తు పెట్టుకుంది. ఇతర పార్టీలతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడంపై గీతా అసంతృప్తిగా ఉన్నారని, అందుకే ఆమె కాంగ్రెస్ పార్టీని వీడి.. బిజెపిలోకి చేరినట్లు సమాచారం. అయితే లోక్‌సభ ఎన్నికల ముందు ఈ పరిణామాలు చోటుచేసుకోవడంతో.. కాంగ్రెస్ పార్టీకి నష్టం చేకూరే అవకాశం ఉంది.

# తప్పును అంగీకరించిన కేజ్రీవాల్

**టి మీడియా, ఫిబ్రవరి 26,న్యూఢిల్లీ :**



2018 పరువు నష్టం కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించింది. యూట్యూబర్ ధ్రువ్ రాథీ వీడియోను రీట్వీట్ చేసిన కేసులో కేజ్రీవాల్‌పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని ట్రయల్ కోర్టును సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి వివరాల్లోకి వెళితే%ా% యూట్యూబర్ ధ్రువ్ రాథీ 2018 మే నెలలో రూపొందించినట్లు చెబుతున్న ఓ వీడియోను కేజ్రీవాల్ తిరిగి ట్వీట్ చేశారు. దీంతో ఆయననపై క్రిమినల్ కేసు నమోదైంది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. ఒకరిని కించపరిచేలా ఉన్న వీడియోను ఇతరులకు పంపడం కూడా పరువునష్టం చట్టం కింద నేరమే అవుతుందని , ఇలాంటి విషయాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోర్టు స్పష్టం చేసింది. అయితే ట్రయల్ కోర్టు సమన్లను కొట్టివేయడానికి నిరాకరించింది. దీనిపై కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.కేజ్రీవాల్ పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ విచారణలో భాగంగా.. పరువును భంగం కలిగించేలా ఉన్న ఆ వీడియోను రీట్వీట్ చేయడం పొరపాటు అని, కేసును మూసివేయాలని కేజ్రీవాల్ కోరారు. ఈ మేరకు కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కోర్టుకు తెలిపారు. ఈ కేసులో కేజ్రీవాల్ తన తప్పును అంగీకరించినందున ఫిర్యాదుదారుని సూచనను సుప్రీంకోర్టు కోరింది. దీంతో ఈ కేసులో కేజ్రీవాల్‌పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని ట్రయల్ కోర్టును సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను మార్చి 11కి వాయిదా వేసింది.



# డిపిఆర్ఓను కలిసిన డబ్ల్యుజెఐ జిల్లా నూతన కమిటీ

**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా వర్కింగ్ జర్నలిస్టు ఆఫ్ ఇండియా వనపర్తి జిల్లా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ ఆదేశాల మేరకు నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన కమిటీ తీర్మాన పత్రాన్ని అందజేయడం జరుగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలరాజు, కార్యదర్శులు యం. గోపాల్, ఆర్. మురళి మోహన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం వైపుచూడని బీబీ పాటిల్

- ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తారో లేదో
- పార్టీ శ్రేణుల్లో కూడా ఆందోళన

**టీ మీడియా, ఫిబ్రవరి 26, జహీరాబాద్ :**



ఎన్నికలు వస్తున్నాయి అంటే చాలు ఎక్కడెక్కడో ఉండే నేతలు అందరు వారి వారి నియోజకావర్గలోకి వచ్చి చేరుతారు. టికెట్ కోసం పక్క నియోజకవర్గాల వైపు కూడా చూస్తారు. కానీ ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న ఓ నేత మాత్రం చాలా వెరైటీగా ఉన్నారు. ఎంపీ ఎన్నికలు హడావుడి జరుగుతున్న నేపథ్యంలో కూడా సొంత నియోజకవర్గం వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఇంతకీ ఎవరా నేత.? రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీ ఎన్నికల హడావుడి మొదలు అయ్యింది. నేతలందరూ బిజీ అయిపోయారు. ప్రజల్లో మమేకం అవ్వడానికి వివిధ ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ జహీరాబాద్ సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్ మాత్రం నియోజకవర్గనికి చాలా దూరంగా సైలెంట్?గా ఉంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి రెండు సార్లు జహీరాబాద్ ఎంపీగా గెలిచారు బీబీ పాటిల్. మళ్ళీ ఎన్నికలు వస్తున్నాయి. చాలా చోట్ల సిట్టింగ్ ఎంపీలు, టికెట్ ఆశించే వారు నియోజకవర్గ వ్యాప్తంగా చక్కర్లు కొడుతున్నారు. బీబీ పాటిల్ మాత్రం ఇవన్నీ పట్టించుకోకుండా జహీరాబాద్ నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నారట. బీబీ పాటిల్ జహీరాబాద్ నుండి రెండు సార్లు ఎంపీగా గెలిచారు. మూడోసారి కూడా తనకే టికెట్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో ఆయన అలెర్ట్?గా ఉండాల్సింది పోయి, ఎందుకు లైట్ తీసుకుంటున్నారో ఎవరికి అర్థం కావడం లేదు.బీబీ పాటిల్ వ్యవహార శైలిని చుస్తే అసలు ఈసారి ఆయన ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తారో లేదో అనే అనుమానం వస్తోంది. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న బీఆర్ఎస్ నేతలకు.. నియోజకవర్గ పరిధిలో మీరు తిరగాలి సార్ లేకపోతే ఇబ్బంది అవుతుంది అని, బీబీ పాటిల్ అనుచరులు కూడా చాలా సార్లు చెప్పారట. ఈ విషయంపై ఆయన మాత్రం నోరు మెదపలేదు. బీబీ పాటిల్ మౌనం వెనుక ఉన్న కారణాలు ఏంటో అనేది ఎవరికి అంతుచిక్కడం లేదు. ఇవన్నీ గమనిస్తున్న కొంతమంది ఇతర పార్టీల నేతలు బీబీ పాటిల్ పార్టీ మారే అవకాశం ఉంది అని ప్రచారం చేస్తున్నారు. మరి కొంతమంది అయితే బీబీ పాటిల్ బీఆర్ఎస్?లోనే ఉంటారు కానీ ఎంపీగా పోటీ చేసే అవకాశం లేదని ప్రచారం చేస్తున్నారు. మరి కొంతమంది అయితే ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేదు కావున పూణేలో ఉన్న బిజినెస్?లు చూసుకుంటూ ఆవైపుకు వెళ్లిపోతారన్న వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇలా ఎవరికి తోచిన విధంగా వాళ్ళు గుసగుసలాడుకుంటున్నారు.రెండు సార్లు ఎంపీగా గెలిచిన బీబీ పాటిల్ అస్సలు సంతోషంగా లేరని చెబుతున్నారు. ప్రతి ఎన్నికల్లో కూడా సొంత పార్టీలోనే కొంతమంది ఎమ్మెల్యేలు ఆయన్ను ఇబ్బందులకు గురి చేసారట. ముఖ్యంగా నారాయణ ఖేడ్, జహీరాబాద్, అంథోల్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని కొంతమంది బీఆర్ఎస్ సీనియర్ లీడర్ల్ ఆయన్ని ఇబ్బందులకు గురి చేసారట. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే బీబీ పాటిల్ ఇప్పుడు చాలా సైలెంట్?గా ఉంటున్నారన్న మరో ప్రచారం జరుగుతోంది. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో.. ఒక మౌనానికి వంద అర్థాలు అంటే ఇదేనేమో అని.. ఇంతమంది ఎదో ఒకటి ఆయన గురించి ప్రచారం చేసినా ఆయన మాత్రం మౌనం వీడక పోవడంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో కూడా కొంత ఆందోళన కలిగిస్తోంది.

# ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైసిపికు బిగ్ షాక్

- టిడిపిలోకి ఎమ్మెల్యే పార్థసారథి, భవకుమార్, తుమ్మల
- పసుపు కండువా కప్పి ఆహ్వానించిన లోకేష్

**టి మీడియా, ఫిబ్రవరి 26,అమరావతి :**



అధికార వైసిపికి ఆ పార్టీ నేతలు షాకుమీద షాకులిస్తున్నారు. ఎన్నికలనాటికి ఆ పార్టీలో ఎంతమంది ఉంటారో తెలియని పరిస్థితి నెలకొంది. పెనమలూరు ఎమ్మెల్యే, ప్రముఖ బిసి నాయకుడు కొలుసు పార్థసారథి, విజయవాడ నగర వైసిపి అధ్యక్షుడు బొప్పన భవకుమార్, కమ్మ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ సోమవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఉండవల్లిలోని నివాసంలో ముగ్గురు నేతలకు లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబు ద్వారా మాత్రమే సాధ్యమని నమ్మి తాము టిడిపిలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. బిడ్డల భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపితో కలసి పనిచేసేందుకు వచ్చిన పార్థసారథి, భవకుమార్, చంద్రశేఖర్‌తో పాటు చేరిన నాయకులకు అభినందనలు తెలిపారు. టిడిపిలో అన్నివర్గాలకు సముచిత ప్రాధాన్యత, గౌరవం ఉంటాయని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో పెనమలూరు నియోజకవర్గం నుండి వల్లభనేని సత్యనారాయణ(ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్), నెరుసు రాజ్యలక్ష్మీ(కంకిపాడు ఎంపీపీ) ధూళిపూడి కృష్ణకిషోర్(కంకిపాడు వైస్ ఎంపీపీ), రొండి కృష్ణా యాదవ్(జిల్లా లైబ్రరీ మాజీ చైర్మన్), మాడలి రామచంద్రారావు(మండల పార్టీ అధ్యక్షులు), లోయ ప్రసాద్(బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), లింగమనేని సత్యవేణి(సీతారామపురం సర్పంచ్), పోలవరపు బొబ్బి(తాడిగడప మాజీ ఎంపీటీసీ), పార్టీ నేతలు కొలుసు పోతురాజు, నిడుమోలు పూర్ణచంద్రరావు, కొడాలి రవి, మండవ ప్రగతి, నలి మాధవ్, దుద్దుకూరి వెంకటకష్ణారావు, బోడపాడు శంకర్, విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి తుపాకుల మహేష్ (వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి), పుప్పాల వెంకటసుబ్బారావు (సీనియర్ నాయకులు), మేకల విజయలక్ష్మి (గొల్లపూడి మార్కెట్ యార్డు డైరక్టర్), చెన్ను సురేష్ (విజయవాడ నగర వైసిపి యూత్ జనరల్ సెక్రటరీ), ఇజ్జడ ప్రదీప్ (సిటీ వైసిపి పబ్లిసిటీ విభాగం కార్యదర్శి),ఉప్పులేటి అనిత (నగర వైసిపి లీగల్ సెల్ విభాగం కార్యదర్శి), పొలిమెట్ల డానియేల్ (అఖిలభారత క్రిస్టియన్ ఫెలోషిప్ ప్రెసిడెంట్), నర్రా అరుణ్ బాబు (వైసిపి సిటీ యువజనవిభాగం కార్యదర్శి), సోనా సునీత, సోనా జయకుమార్, సోనా రాజేశ్వరి, కురుముల రాజా, షేక్ నాగూర్ తదితర ముఖ్యనేతలు యువనేత సమక్షంలో పార్టీలో చేరారు.

# జర్నలిస్టుల గురించి కేటీఆర్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది

- అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు
- బుద్ధారం రవికుమార్ నాన్ అక్రిడేషన్ జర్నలిస్ట్

**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**



కేటీఆర్ జర్నలిజం గురించి మాట్లాడుతుంటే జర్నలిజమే సిగ్గుతో తలవంచుకుంటుంది?

కేటీఆర్ గత ప్రభుత్వంలో జరిగిన జర్నలిస్టుల దాడులు సంఖ్య ఎంత జర్నలిస్టుల గురించి మాట్లాడే హక్కు మీకుందా కేటీఆర్ మీ అధినేత కేసిఆర్ అయినా మీ నాన్న జర్నలిజాన్ని లైవ్లో తిట్టినప్పుడు మీ తల ఎక్కడ పెట్టుకున్నావ్. జర్నలిజంపై స్వార్థపు రాజకీయ నాయకులు ఉన్నంతకాలం నీలాంటి నాయకుల అవకాశవాదులుగా వాడుతూనే ఉన్నారు జర్నలిస్టులని గత ప్రభుత్వంలో జరిగిన జర్నలిస్టుల దాడులను శంకర్ జర్నలిస్టుపై చూపిన ప్రేమను ప్రతి జర్నలిస్టుపై చూపించాలి. మీ ప్రభుత్వంలో జరిగిన జర్నలిస్టుపై జరిగిన దాడులు కేసులు మీరు స్వయంగా పోలీస్ స్టేషన్లకు వెళ్లి మీరు చెప్పిన మీరు చెప్పే సెక్షన్లను పెట్టించి ఆ కేసులు అన్నిటిని కోర్టులో వేయవలసిందిగా కోరుతున్నాం. జర్నలిజంపై మీ ప్రభుత్వం చేసిన అరాచకాలను తిప్పికొట్టే విధంగా గతంలో ఉన్న ఎమ్మెల్యేలపై మంత్రులపై కేసులు పెట్టండి కేటీఆర్. మీరు ఈ రకంగా చేస్తే జర్నలిస్టు సంఘాలన్నీ మీ వెంట ఉంటాయి. నాల్గవ పిల్లరైన జర్నలిజాన్ని కాల కిందేసి తొక్కలని చూసిన మీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుపై కత్తి పెట్టిన మీ ప్రభుత్వం.

కేటీఆర్ తీన్మార్ మల్లన్న పై దాడులు చేయించినప్పుడు పోలీసు వ్యవస్థను పోలీసులను క్యూ న్యూస్ ఆఫీస్కు లైవ్ లో నోటీసులు ఇచ్చినప్పుడు ఎక్కడున్నారు కేటీఆర్. ముసలి కన్నీరు కారుస్తూ జర్నలిజం విలువల గురించి మీరు మాట్లాడటం తగదు. ప్రశ్నించే గొంతులు ప్రజాస్వామ్యాలు ఇప్పుడు గుర్తుకొచ్చాయా. పదేళ్లుగా గుర్తుకు రాని ప్రశ్నించే గొంతుకలు మీ గొంతుతో వింటే జర్నలిజం గొంతు మూగబోతుంది. తొలి వెలుగు రఘు నీవు పోలీసులతో కిడ్నాప్ చేయించినప్పుడు మీ గొంతు ఎక్కడ పోయింది. గత ప్రభుత్వంలో సీనియర్ జర్నలిస్టులైన రవి ప్రకాష్ అన్నం చిన్ని ఇలా చెప్పుకుంటూ పోతే జర్నలిస్టులపై మీరు చేసిన దాడులు అన్నీ ఇన్ని కావు కేటీఆర్. జర్నలిస్టులను పట్టపగలే దాడులు చేసిన మీ ప్రభుత్వ నాయకులు ఎమ్మెల్యేలు మంత్రులు, సిగ్గుతో తలవంచుకోవాలి.దొంగ కేసులు అంటూ కేటీఆర్ మరి మీ హయాంలో జర్నలిస్టులపై ఎన్ని దొంగ కేసులు పెట్టారు. లేదంటే కేటీఆర్ మీ ప్రభుత్వంలో జరిగిన ఇసుక దందాలను రాసిన జర్నలిస్టులపై మోపిన కేసులు మీకు తెలీదా. పోలీసులను తొత్తులుగా ఉపయోగించిన మీరు పోలీసుల విలువల గురించి మాట్లాడుతుంటే పోలీస్ వ్యవస్థ కన్నీరు మున్నీ రై ఏడుస్తుంది. గతంలో మీ కారు ఆపారని ఓ కానిస్టేబుల్ ని వేల మందిలో" ఏ లం... కొడుకు" అన్న నీ నోరు పోలీసుల విలువల గురించి మాట్లాడుతుంది.

గత ప్రభుత్వ ఎమ్మెల్యే మహబూబ్నగర్లో మీ శైలిని చూసి " ఏ లం... కొడుకు అన్న పోలీసును ఆ ఎమ్మెల్యే పై కేసు పెట్టండి. జర్నలిస్టులపై జరిగిన హత్యాయత్నాలు మీకు తెలియనివా..? ఇప్పుడు జర్నలిజాన్ని సమర్థిస్తూ విలువల గురించి మాట్లాడుతూ ముక్కున వేలు వేసుకునే విధంగా మాట్లాడుతుంటే మొదట నా మీ ముక్కును నెల రాయాలి కేటీఆర్. డిజిటల్ మీడియా గురించి మీరు మాట్లాడుతుంటే డిజిటల్ మీడియాలో మీరు కూసిన కారుకూతలు అదే డిజిటల్ మీడియాలో ఉన్నాయి. మీరు చేసింది నూటికి నూరు శాతం జర్నలిజాన్ని మాయం చేయాలని చూసినా మీ ప్రభుత్వాన్ని కనుమరుగు చేసింది జర్నలిజం. జర్నలిజం పై మీరు చేసింది రాజ్యాంగానికి తూట్లు పొడిచి ఈరోజు మేము చేసింది గొప్పలు అంటూ జబ్బలు సరుస్తున్న కేటీఆర్. 10 సంవత్సరాలలో జర్నలిజాన్ని రాజ్యాంగంలో ఉన్న హక్కును జర్నలిజం స్వేచ్ఛను అనగా తొక్కి ఈరోజు నేనంటీనామ్మ అన్నట్టుగా ఉంది కేటీఆర్ జర్నలిజాన్ని లైవ్ లో తిట్టిన కేసీఆర్ పై కేసు పెట్టాలి కేటీఆర్ భూ కబ్జాల పైన నిజా నిజాలు వెల్లడించిన జర్నలిస్టులపై మీరు చేయించిన దాడులు వాటిని మీడియా ముందు పెట్టాలి. గతంలో జరిగిన జర్నలిస్టులపై దాడులను పూర్తి బాధ్యత మీరు తీసుకోవాలి. గతంలో జరిగిన జర్నలిస్టులపై దాడిని ఎంతమంది ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇసుక మాఫియా మట్టి మాఫియా చేసిన దాడుల్లో పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి మలమూత్రాలు విసర్జించేలా కొట్టిన మీ ప్రభుత్వం . జర్నలిస్టులు అన్న పేరు వింటేనే పిచ్చికుక్క కరిచినట్టు ఎగిరిపడే కేటీఆర్ స్వయంగా దగ్గర ఉండి అడ్డగోలు కారుకూతలు కూసిన మీరు జర్నలిస్టులను కాపాడుతారా. వార్తలు రాసే జర్నలిస్టులను "నీవు రాస్తావా వ్యా.. ఏ పేపర్ నీది" అన్న వారిని ఏం చేస్తారు.

**మొదటగా మీ పద్ధతులను మార్చుకొని జర్నలిజం జోలికి వస్తే తస్మాత్ జాగ్రత్త**

నాన్ అక్రిడిటేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా జర్నలిస్టులను ఎవరికించపరిచిన పోలీసులను అడ్డుపెట్టుకొని జర్నలిజం మనుగడనే లేకుండా చేయాలనుకుంటున్న మీ ఆలోచనలని ఎప్పుడూ తిప్పికొడుతూనే ఉంటాం.

జర్నలిజం జోలికి వస్తే ఎవరైనా క్షమిస్తారేమో కానీ మేము క్షమించం. జర్నలిజం జోలికి వస్తే నడ్డి విరిచినట్టుగా మేము రాసే కథనాలు ఇంకా ముందు ముందుకు వెళ్తాయి.


జర్నలిజం పేరుట జర్నలిజన్ని కొంతమంది రాజకీయ నాయకులకు బ్రోకరిజంగా చేస్తున్న వ్యక్తులను తొక్కి పట్టి నార తీసేయ్ విధంగా ఉంటుంది ఈ జర్నలిజం. కర్ణుని చావుకు వెయ్యి కారణాల అన్నట్టుగా జర్నలిజాన్ని మీరు కాల రాయాలని చూస్తే ఉవ్వెత్తున ఎగిసిపడి మీ మెడకు చుట్టుకుంటుంది జర్నలిజం. ప్రశ్నించే గొంతులను వేలం పాటలో పాడాలని చూస్తే రాజకీయ నాయకుల్లారా..?100 గొడ్లను తిన్న రా బందు ఒక్క గాలి వానికే కుప్పకూలినట్టుగా కుప్పకూలిచేలా ఉంటాయి మా కథనాలు కర్రతో కత్తులతో సమాధానాలు మీరిస్తే మేము రాసే రాతలతో మీ తలరాతను మారుస్తాం జర్నలిజం విలువలను తూకాలు పెట్టి కొలిచినట్టుగా మీరు కొలవాలనుకున్న ప్రజలు ఇచ్చే తీర్పులు మాత్రమే జర్నలిజంతోకం వేస్తుంది. జర్నలిస్టులపై దాడులు జరిగినప్పుడు మంత్రులు ఎమ్మెల్యేలు ఫోన్లు ఎత్తకుండా ఉండి ఇప్పుడు జర్నలిస్టు ఇంటికి వెళ్లి పరామర్శించడం వెనుక ఆంతర్యం ఏంటి.

# గాయకుడు పంకజ్ ఉదాస్ కన్నుమూత

**టి మీడియా, ఫిబ్రవరి 26,ముంబై :**



మ్యూజిక్ లెజెండ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత పంకజ్ దాస్ (72) అనారోగ్యంతో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్తను పంకజ్ కుమార్తె నయాబ్ ఉదాస్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. గుజరాత్‌లోని జెట్‌పూర్ ప్రాంతంలో 1951 మే 17న ఆయన జన్మించారు. గజల్, నేపథ్య గాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన హిందీ సినిమా, భారతీయ పాప్ రచనలకు మంచి గుర్తింపు వచ్చింది. 1980లో ఆహత్ అనే గజల్ ఆల్బమ్‌తో తన కెరీర్‌ను ప్రారంభించారు. 1981లో ముకరర్, 1982లో తర్రన్నుమ్, 1983లో మె%ఎ%ఫిల్, 1984లో పంకజ్ ఉదాస్ లైవ్ ఎట్ రాయల్ ఆల్బర్ట్ హాల్, 1985లో నయాబ్ వంటి అనేక హిట్‌లను రికార్డు చేశారు. 2006లో ఆయన పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. 1970 నుంచి 2016 వరకూ పలు సినిమాల్లో పాటలు ఆలపించారు.



## ముఖ్యమంత్రిని కలిసిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు నియమించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి వారి కుమారుడు ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ ఆదిత్య రెడ్డి కలవడం జరిగింది.

# ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తల పరిస్థితి ఏంటి

- జనార్థన్‌రెడ్డి నుంచి రాజశేఖర్‌రెడ్డి దాకా తయారు చేశా
- వీ.హనుమంతరావు

**టీ మీడియా, ఫిబ్రవరి 26,**



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ.. అదే జోష్‌తో పార్లమెంట్ ఎన్నికలకూ సిద్ధమవుతోంది. ఇప్పటికే ఎంపీ స్థానాలకు ఆశావహుల నుంచి విపరీతమైన పోటీ ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో సీనియర్ల మధ్య ఎంపీ టిక్కెట్ల పంచాయితీ ముదిరేలా కనిపిస్తోంది. ఇప్పటికే చాలాచోట్ల.. సీనియర్ నాయకులు పార్లమెంటు సీట్లపై కర్చీఫ్ వేసుకున్నట్టు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలంటూ పీసీసీని, హైకమాండ్‌ను డిమాండ్ చేస్తున్నారు సీనియర్ నేత వీ.హనుమంతరావు. ఖమ్మం లోక్‌సభ స్థానంలో అవకాశమిస్తే మంచి మెజార్టీతో గెలుస్తానని చెప్పుకొచ్చారు. బీసీలు ఇంకెన్నాళ్లిలా ఓట్లువేసే మెషీన్‌ల మాదిరి ఉండాలని ప్రశ్నించారు వీహెచ్. గెలిచింది కాబట్టి ఇప్పుడంతా కాంగ్రెస్‌లో వచ్చిచేరుతున్నారనీ.. వాళ్లకు అవకాశమిస్తే ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తల పరిస్థితి ఏంటంటూ వీహెచ్ ప్రశ్నించారు.జనార్దన్‌రెడ్డి నుంచి రాజశేఖర్‌రెడ్డి దాకా.. ఎంతో మంది నాయకులను తయారు చేశాననీ.. ఇప్పుడు తనకే గుర్తింపు లేకుండా పోయిందని వీహెచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తనకు ఈసారి ఎంపీసీటు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేగా గెలిస్తే ఒక్కరోజే హ్యాపీగా ఉండేవాడిని: జగ్గారెడ్డి..

వీహెచ్ ఇలా ఉంటే.. మరో సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి మాత్రం మరోలా రెస్పాండయ్యారు. మెదక్ ఎంపీ సీటు దక్కించుకునేందుకు హడావుడి చేస్తున్నారంటూ, తనపై కమలంనేతలు చేసిన ఆరోపణల్ని ఖండించారు జగ్గారెడ్డి. ఇప్పుడున్న బీజేపీ నేతలు.. తనముందు బచ్చాగాళ్లంటూ తీసిపారేశారు. తనకు కావాలంటే డైరెక్టుగానే ఎంపీ సీటు అడుగుతానని చెప్పారు జగ్గారెడ్డి. అసలు తనకా ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలిస్తే ఒక్కరోజే హ్యాపీగా ఉండేవాడినన్న జగ్గారెడ్డి%ా% తాను ఓడినా ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చినందుకు రోజూ హ్యాపీగా ఉంటున్నానని చెప్పుకొచ్చారు.